యౌవనం యౌవనాన్ని ప్రేమిస్తుంది. ఆ యౌవనం అందమైన ఆకారంతో వుంటే మరింత ఆకర్షించబడుతుంది. ఆ ఆకర్షణ మంచికా, చెడ్డకా అని ఆ వ్యక్తి మంచిని కోరే వాళ్ళు ఆలోచించాలి.



మనసూ... 'ప్రేమ'

"అత్తయ్యా! అత్తయ్యా!!"

మగ అరుపు. తలుపుల దబదబ.

"ఎవరూ వారూ? వచ్చే....వచ్చే...." తలుపు తీసిందావిడ.

"నేను. రామాన్ని.... బావున్నావా?.... ఆఁ ఏరీ రాణీ, భాను, కృష్ణా...."

"వస్తారు. మాట్నీ కెళ్ళారు. రండి లోపలికి.... అతను....?"

"ఆఁ.... మనవాడే. శాస్త్రి తాతయ్య లేడూ. వాళ్ళ కూతురు కొడుకు."

"ఎవరూ ఆ ఎస్సయిగారి...."

"ఆఁ- పోలీసు బాబాయ్ అనేవాళ్ళం.... వాళ్ళబ్బాయే."

"ఆఁహా! ఎపుడో చిన్నపుడు చూశా. ఎంత వాడయాడు? ఏఁవుద్యోగం?"

"బీయెస్సీ పరీక్షలు రాశాడు. ఫస్ క్లాస్‌లో ప్యాసవుతాడు. జూన్‌లో ఎస్సైగా సెలక్టవుతాడు."

"అలాగా కూర్చొండి కాఫీ తెస్తా"

ఆవిడ వంటింట్లోకి వెళ్ళింది.

గిన్నెల చప్పుళ్ళు, డబ్బామూతల తపతపలు. ఇంతలో వీథిలోంచి కిలకిలలు.

రెండు పెద్ద పరికిణీల రెపరెపలు, చిన్న గౌను పరపరలూ వినబడుతూ లోపలికొచ్చాయి. ఆశ్చర్యంగా ఆగాయి

"ఓరినీ....రాపుడు బావా! ఎప్పుడూ రాక! అత్తా,వాళ్ళూ బావున్నారా?" అంటూ పెద్ద పరికిణీ అప్పటిదాకా తనవైపే చూస్తూ నేల చూపులు చూస్తున్న యువకు డెవరన్నట్టు కనుసైగ చేసింది.

భాను, కృష్ణ లోపలికెళ్ళి పోయారు, అమ్మతో సినిమా కబుర్లు చెప్పడానికి.

"ఇతను సుధాకర్ బీయెస్సీ.... మా పోలీసు బాబాయ్ కొడుకు ఈ అమ్మాయి మా వదిన మిస్ రాణి."

నేల చూపులవాడు తలెత్తి, అలవోకగా చూశాడు.

'నమస్తే' వికసిత పద్మానికి మొగ్గ అడ్డొచ్చింది.

"గ్లాడ్ టూ మీట్యూ" కుబుసం విప్పే పాము బుసబుసలా, ఫారిన్‌మంకీ తెలుగు కిచకిచలా వుంది భానుకి.

తీయబోయే సినిమాకి వేయబోయే హీరోగా కనబడాడు రాణి కళ్ళకి.

కృష్ణ కాఫీలు తెచ్చింది.

రామం తీ . కొన్నాడు.

"నో.... ఐవాంట్ బటర్‌మిల్క్ "

మొహం చిట్లించాడు సుధాకర్. రెం సీసాల బ్రాందీ తాగిన వాడికి పుల్లమజ్జిగ ఇచ్చినంతగా బాధ పడ్డాడు

ఓవర్ యాక్షన్ చేసే నటుణ్ణి డైరెక్టర్ చూసినట్లు రామం చిరాకుపడి "ఫరవాలేదు తీసుకో."

"ప్లీజ్ టేకిట్ మిస్టర్ సుధా" వీణ మీటింది రాణి.

"నో. ఐ హేట్ కాఫీ"

రాణి కొద్దిగా నొచ్చుకొని "సోర్లెండి. మజ్జిగే తెస్తా" కాఫీ కప్పు పట్టుకు పోయింది.

"అంత నీరేంవిటే బాబూ?".... కృష్ణ అంటోంది.

"ఉష్ష్...." తల్లి కసిరింది.

"అతనికి తెలుగు రాదా?" భాను సందేహం.

"ఏమేవ్ చిన్నోదినా. ఇలారా సుధకి పరిచయం చేస్తా" రామం పిలుపు

గ్రద్దని చూసిన తెల్లని బొద్దు కోడి పిల్లలా లోపలికి తుర్రుమంది భాను.

"హి....హి....హి....దానికి సిగ్గెక్కువ" అన్నాడు రామం కానీ సుధాకర్‌కి అలా అనిపించలేదు. ఏ భావమూ ప్రకటించ లేదు.

"అబ్బాయి రామం సినిమాకని వచ్చారేమో భోంచేసి మొదటాటకి పోయి రండి. పెందరాళే పడుకోవచ్చు.... ఆఁ.. అమ్మావాళ్ళు బావున్నారా?

అత్తయ్య వాళ్ళ ముందరికొచ్చి చెప్పింది.

"సినిమాకన్ని రాలేదు. నీతో మాటాడాల్సిన పనుండివచ్చాం.... ఇంటి దగ్గర అంతా బాగానే ఉన్నార్లే."

సుధకేసి చూశాడు.

కళ్ళలో ఆజ్ఞ గ్రహించాడు.

మహారావణ. అహిరావణుల్లా కన బడారు భానుకి.

రామం ఏదో ఆలోచించి "అత్తా కాసిని మంచి నీళ్ళియ్య"

వంటింట్లోకి తనూ వెళ్ళాడు.

"చూడూ...."


ఆవిడ చూసింది, ఏమిటన్నట్లు

రామం గుసగుస మొదలెట్టాడు.

"ఆయన మన రాణిని చూసుకుందామని వచ్చాడు."

"ఆఁ!" వెంటనే పమిట సర్దుకొంది అత్తయ్య. "చెప్పావు కామా!" ఏదో పొరపాటైందనుకుంది.

అవతల రాణి పది మాటలు మాట్లా

చాకలి పడంలేదా

వాషింగ్ మెషిన్ కొనండి

బట్టలు ఎక్కువకాలం మన్నుతాయి
కరెంటు ఖర్చు నెలకు రు. 1-50 మాత్రమే

సంప్రదించండి

సోనోవిజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

Suvarna




SPRINGFIELD AGENCIES (Regd.)
E-32 FATEH NAGAR NEW DELHI-110018

ORDER FORM ... DAY

AJP — 9

The Manager
Springfield Agencies (Regd.) New Delhi-110018

Dear Sir,
Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20 - per month instalment alongwith all the documents for possession. As per your instalment system I agree to pay the instalments regularly.

NAME.......................... AGE......YEARS
ADDRESS..........................................
P.O. ............... PIN ☐☐☐☐☐☐ DIST............
OCCUPATION................. SIGN...............

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER

## పుత్రులు లేని సోదరీమణులకు

వివాహం తరువాత సంతానం లేకుండుట, సంతానం కలిగి వెంటనే చనిపోవుట, వెంట వెంటనే కుమార్తెలు కలుగుట మొదలగు లోపంలు తొలగించబడి మా గ్యారంటీ చేయబడిన చికిత్స ద్వారా పుత్రుని పొందండి. వేలాదిమంది సోదరీమణులు పుత్రులను పొందారు అందరూ విజయం పొందారు. ధర రు 20/- పూర్తి కోర్సు రు. 55/-. ప్రయోజనం లేనట్టయితే ధర వాపసు ఇవ్వబడును.

BASANT CHIKITSALAYA A_5)
P.o Maira Barith (Patna)

## వార్తలకు, వ్యాఖ్యలకు
## "ఆంధ్ర జ్యోతి"
## దిన పత్రికనే చదవండి.

## దాంపత్య సుఖంలేని నిరాశా జీవికి!

"సింహ" వీర్య మాత్రలు వీనిని సేవించిన చిన్నతనమునందలి చెడు అలవాట్లువలన గలిగిన శుక్లనష్టం హరించి కండపుష్టి. ఆరోగ్యము. బలము. దాంపత్యసుఖము. నరము పటుత్వం. దేహదారుఢ్యం. ఉత్సాహం చురుకుదనం కలుగును. వీటన్నిటిని త్వరితగతిని సమకూర్చగల "సింహ" వీర్య మాత్రలు వృద్ధులు. విద్యార్థులు కూడా వాడదగిన బలవర్ధక ఔషదం. పోస్టు ఖర్చుతో రూ. 16-00.

KASTHURI [illegible]IDDHALAYA
34, P. K. G [illegible] Lane. Madras-1

## దేవి పిల్స్

REGD

వాడండి ముఖ్యంగా అలక్ష్యమైన.
క్రమముగాకాక పోయిన బాధతో కూడిన.
లేక ఆగిపోయినబహిష్టకు

SEALED PACKING
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO. MADRAS-21


డితే సుధ ఇంగ్లీషులో ఒకటి రెండు మాటలంటున్నాడు. కృష్ణ వుండుండి నవ్వుతోంది తెలవకున్నా.

భాను ఇవతలకే రాలేదు, మరో గదిలోంచి.

"పెద్దమ్మాయ్..." అరిచిందత్త.

"ఫరవాలేదు మాట్లాడుకోనియ్యి. ఒకళ్ళ గురించి ఒకళ్ళకి తెలుస్తుంది...." రామం భరోసా ఇచ్చాడు.

రాణి రాలేదు.

"వాళ్ళ నాన్న మేనరికం చేస్తానంటే, నల్లగా ఉంది పిల్ల. వద్దన్నాడు పెళ్ళి వచ్చేనెలన్నాడు ముసలాడు. ఈ లోపలే మన వాళ్ళలో అందమైన పిల్లని సొంతంత్రంగా చేసుకుంటాడట.

అతని పెళ్ళికని రెండు వేలు తల్లి దాచింది. పిల్ల నచ్చితే తన ఖర్చుతో గుళ్ళో ముడెట్టుకుంటాడు కట్నం పేరనేం తీసుకోడు నిం.షం.

తన డైలాగు చాలా బాగా చెప్పాననుకొన్న కొత్తనటుడిలా సంతృప్తిగా వున్నాడు రామం.

విన్నంతసేపు అత్త ముఖంలో కుతూహలం. ఆనందం, సంభ్రమం ఒకోటే దోబూచులాడాయి.

హఠాత్తుగా పిల్లపెళ్ళి బెంగ గుర్తొచ్చింది. ఇన్నాళ్ళూ ఎన్నో సంబంధాలు చూసింది.

ఎందరికో స్వీట్లూ, హాట్లూ పెట్టింది. పిల్లనెన్నోసార్లు 'అరువు ముస్తాబులు' చేసింది.

పిల్ల పీయూసీ దాటితే 'డిగ్రీవాడు' దొరకడని ప్రస్తుతం వంటింటి చదువు దాటనీయడంలేదు.

'వధువు కావాల'ంటూ వరుడే కొంపకొస్తే అతకి మతేపోబోయింది. తమాయించుకొంది.

అంతరంగపు అవతలి ప్రక్క ఆలోచించింది. కొంచెం భయసందేహాలు ఊగులాడాయి. "ఒరేయ్. ఎంతైనా పిల్లనిచ్చుకొనే దాన్ని, మరి వాళ్ళ నాన్న ఎస్సై కూడాను మోసం చేసి కొడుక్కి పిల్లనంటగట్టానని నన్నూ నా కూతుర్నీ జైల్లో పారేస్తాడేమోరా!"

అల్లుడు అమాయకుడూ, వియ్యంకుడు చండశాసనుడూ అందులో పోలీసువాడూ అని ఆవిడ ఉద్దేశ్యం.

"నీ కలాటి భయంలేదు. తండ్రి నెదిరించగల స్తోమతుంది. మనూర్లో నీ కిష్టమైన పెద్దల్ని తీసుకెడతాం మీ తరపున నేనున్నాగా."

"పోనీ మీ నాన్నని తిసుకు రారా."

ఆంధ్రజ్యోతి సచిత్ర

## సుభాషితాలు

లోక వ్యవహారంబు, వెఱపు సిగ్గు, దాక్షిణ్యంబు, ధర్మస్వభావంబు ఈ అయిదు గుణములు లేని మనుజుని సావాసంబు చేయరాదు.

—నీతిశాస్త్రము

* * *

బాలుర చెలిమి, కారణములేని నగవు, స్త్రీల యెడ వాదాడుట, దుర్జనుని చెంత కొలువుండుట, గాడిద నెక్కుట, వీటిచే మనుష్యులు చులకన అగుదురు.

—నీతి శాస్త్రము

* * *

భార్యలు, భర్తలు సంసారంలో బాధలను గురించి చర్చించుకుంటారు. పెళ్ళికాని అమ్మాయిలు, అబ్బాయిలు సంసారంలో సుఖాన్ని గురించి కలలు కంటుంటారు.

—కోలిన్స్

* * *

ఆత్మ విశ్వాసము లేనివాడు నాస్తికుడు.

—వివేకానందస్వామి

* *

మనిషి పుట్టిన ముహూర్తానికి విలువ వుంది. చచ్చిన ముహూర్తానికీ విలువ వుంది. ఆ రెండు ముహూర్తాల మధ్యకాలం మహ తరమైనది. దాని విలువ గ్రహించగలవాడు వివేకవంతుడు.

—రిచ్‌మండ్

సేకరణ : రామినేనికోటేశ్వరరావు

---

"చంపెయ్యడూ. మీ వియ్యంకుణ్ణి తీసుకొచ్చి పాను చెరిపెయ్యడూ?"

"ఏమోరా. ఏదో భయంగా వుంది."

"ఇదిగో అత్తా తరవాత నీ యిష్టం. నేనేం కునవట్లా రోడ్లటుకు తిరగడం లేదు. "సోమలింగం హోల్‌సేల్ బట్టల షాపు"లో గుమాస్తాగా చేస్తున్నా. రెండొందలు సంపాయిస్తున్నా. అతనూ మన చుట్టంవే. ఇంకా భయంవే?"

అత్తయ్య కొంత మెత్తబడింది.

"సరేలే.... అసలతనికి పిల్ల నచ్చిందో లేదో?"

"అది. అలా అన్నావ్ బావుంది కనుక్కొస్తా"

రామం వంటిల్లు దాటబోయి. ఠపీమని ఆగి ముసిముసిగా నవ్వుతూ పిల్లిలా వెనక్కొచ్చి "అత్తా నీ అల్లుణ్ణీ. కూతుర్నీ చూడు"

"ఏం" గుమ్మం దాకా వచ్చి తొంగి చూసింది. ఇంచుమించు కదిత్తే తగిలేలా ప్రక్క ప్రక్క నిలబడ్డారు. రాణి ఎదుటి గోడమీద సినిమా పోస్టరని చూపిస్తూ. సన్నివేశాలు వివరిస్తోంది.

కొన్నిసార్లే నవ్వుగా అన్నిసార్లూ రాణిని నిలువునా కొలిచేస్తున్నాడు.

'ముక్కుతో ఆల్సేషియన్లా వాసన పీలుస్తున్నాడు.' అనుకొంది భాను గది కిటికీ లోంచి.

'ఊహూ, జోడూ బానేవుంది. నా నాయినే. రావుడూ మీనాన్నావాళ్ళకీ మా మీద వీసమెత్తు దయ లేకపోయినా చచ్చి స్వర్గానున్న మా మామయ్య మొహం చూసైనా ఎవరూ రావడంలేదు. నీ కడుపు చల్లగావుండా. నేనంటే ఎంతభిమానంరా నీకు?" అని మెటికలు విరిచింది.

"అత్తా. మా చెల్లెలొహటీ. మా వదిన్ను మరోటీనా? కాళ్ళ దగ్గర బేరం కాశీవెళ్ళినా రాదు. ఏంవంటావ్?"

"మరే. ఇపుడేం చేద్దాం?"

"ఏంవుంది. ఊళ్ళో పెద్దల్ని ముగుర్ని పిలుచుకో. తాంబూలాలుచ్చుకుందాం. అందాకా అల్లుడి బట్టలికి ఓ వెయ్యి పారెయ్యి. ముహూర్తం పెట్టించు. ఎవర్నీ పిలవొద్దు. ఖర్చు దండగ. ఏ గుళ్ళోనో గుప్‌చిప్‌గా ముడెడదాం. సరేనా?"

"ఇది కలా? నిజమా? పిల్లాడు బుద్ధిమంతుడేనా? ఏంవిటో నాకేదోలా అనిపిస్తోందిరా"

"అత్తా. ఆఖరుసారి చెబుతున్నా. వాడేం దిక్కులేని వెధవకాదు. నేనో షండాకోర్నిగాదు. నువ్వో వెర్రిదానివికాదు. ముగ్గురు సాక్షులు ముష్టిపీనుగులు కారు. ఇది లోకంవేంగాని స్మశానం కాదు. రోజుల్తరబడి అలా ఆలోచిస్తూనే వుండు. మా పెద మామయ్య కూతురు సీత నిచ్చైనా కట్టబెట్టేస్తా. పిలిచి పిల్ల నిమ్మనడుగుతూ వుంటే నీ కళ్ళకి మేం లుచ్ఛాగాళ్ళలా వున్నాం."

కాళ్ళు బాదుకుంటూ గబగబా వచ్చి "సుధా రారా పోదాం!"

ఓ. ఎస్.... ఇద్దరూ గుమ్మం దిగారు.

రాణి ఈ గడబిడ తెలీక 'సుధాకర్. ప్లీజ్ ఆగండి ఫోంచేసి వెళుదురుగాని....' 'రారూ?' అన్నట్టు చూసింది.



దక్షిణ భారత నటీ నట సమాఖ్య న్యూఢిల్లీవారు 21 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రదర్శించిన "సిద్ధార్థ" నాటకంలో డాక్టర్ పి. హెచ్. రావు. శ్రీమతి అన్నపూర్ణ డాక్టర్ టి. జి. శాస్త్రి. శ్రీ యస్. వెంకటరావు

'వాట్ హేపెండ్ రామన్' వెళ్ళాలని లేక విసుగా అడిగాడు.

"ఆడాళ్ళే కదాని మోసం చేద్దాంవని వచ్చాంట ఎంత అవమానం!"

"హౌ. వెరీ బాడ్. నాన్సెన్స్" చిరాగ్గా పోబో వెనక్కి తిరిగాడు.

రాణి బిక్క మొహంతో "ప్లీజ్ ఐ ఎక్స్ప్లైన్ టు మై మమ్మీ సుధా."

"ఎస్. కమాన్."

ఇద్దరూ మళ్ళీ గుమ్మ మెక్కారు.

రాణి ఏడుపు. అత్తయ్య ఓదార్పులు— కృష్ణ ఆ గొడవకి వీళ్ళే కారణమని వాకౌట్ చేసే ప్రతిపక్ష నాయకురాలిలా చూసింది.

అనుమానాలు- పరిష్కారాలు.

ప్రళయం- ప్రశాంతి. అన్నీ వినబడుతున్నాయి. అత్తయ్య ఆగమనం.

'ఆ రాణీ. పూళ్ళోకి వెళ్ళి సూర్యం మాష్టార్నీ. రాజు బాబాయ్‌ని వాళ్ళనీ తీసుకొస్తా. ఇల్లు జాగ్రత్తగా చూసుకోండి. ఎక్కడికీ పోకండి.' అని అటు చెప్పి. ఇటు తిరిగి "రామం ఫోంచేసి ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూండండి. డబ్బొ తేవాలిగా."

రామం. సుధా ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

"అలాగే అత్తా."


"ఓకే. ఆంటీ"

రాణీ. కృష్ణ నవ్వుకున్నారు.

భోజనాలు చేసి. రామం చెప్పే కథల్ని వింటూ విరగబడి నవ్వుకుంటున్నారు సుధాకర్ తప్పించి. వుండుండి ఓ వంకర చూపు రాణికే విసురుతున్నాడతను.


కాస్సేపటికి అత్తయ్య వచ్చింది.

ఆమె ముఖం రాహువు విడిచిన చంద్రునిలా వుంది



సంక్రాంతి ముగ్గు

ఎమ్. లక్ష్మీరామ్, సికింద్రాబాద్




ఇందుపగింజ పెట్టిన తేటనీరులా, నిర్మలంగా వుంది.

ఇందాక వున్న హడావిడి లేదు.

"ఒరేయ్ రామం డబ్బు తీసుకొని సూర్యం మాస్టారు పొద్దున్నే వస్తారు. రాజు బాబాయి ఈ పాటికి బయల్దేరి వుంటాడు. మీతో మాట్లాడతాడు. ఈలోగా నేను ఫోంచేసి వస్తా."

ఏంచేద్దామన్నట్టు చూశాడు సుధవైపు.

"ఓ. కే" అన్నట్టు తలూపాడు.

పిల్లలకి పడగదిలోను వాళ్ళిద్దరికి ందు వసారాలోను. వంటింటి గడపపై తనకి పక్క వేసిందత్తయ్య.

"వూళ్ళో దొంగల భయాలురా అబ్బాయి" అని వసారా తలుపులు లోపల తాళం వేసి పడుకోండి.

అందరూ నిద్దర్లోతున్నారు. ఆవిడతప్ప.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గల వారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిసంపాదించింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతోనే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P. O. KATRI SA AI AYA

లేచి రాణిని చూసింది. వెర్రిపిల్ల! కమ్మని కలకంటోంది కాబోలు నవ్వుతూ కలవరిస్తోంది.

ఏ దేవతో బంగారు తామరపువ్వుని తెస్తూ ఇక్కడ మర్చిపోయి వెళ్ళినట్టుంది.

'ఏ మహాలక్ష్మీ ఈయింట వెలిసింది.' అనుకుంటోందావిడ.

పెళ్ళైంది. సుధాకర్ దుబాయ్ దీవులకి వెళ్ళిపోయాడు. గడియారాలు, ట్రాన్సిస్టర్లు, ఒహ టేవిటి ఎన్నో వ్యాపారాలు చేస్తున్నాడు. లక్షలు సంపాదించాడు. స్వదేశానికి విమానంలో వస్తున్నాడు.

ఎయిర్ హోస్టెస్ కసిగా క్రైపెక్కించేలా నవ్వింది. విమానం ఊగింది. ఢామ్మంది కెవ్వనకేక.

లేచి కూర్చున్నాడు సుధాకర్.

ఎదురుగా ఎప్పుడొచ్చారో తన తండ్రీ. రామం తండ్రీ అత్తయ్యని మెచ్చుకుంటున్నారు.

కలలో ప్రమాదం తప్పించుకొంటే కొత్త డేంజరొచ్చి పక్కలో చేరింది అనుకుంటూ లేవబోయాడు.

చాచి గూబ అదిరేలా కొట్టాడు ఎస్సై బాబాయ్. సుధ కంట నీరు చిమ్మింది.

"వాటీజ్ దిస్ న్యూసెన్స్."

"నీ ఇంగ్లీషు తగలెయ్య అపుడే ఫారిన్లో వున్నట్టే ఛస్తున్నావు. ఇప్పటికి మూడు కొంపలు కూల్చావు. చెల్లాయి పెళ్ళికని వుంచిన ఆ వెయ్యికూడా దోచేశావు ఇంకా ఈవిడ్ని కూడా వున్న కరిపిద్దామనుకున్నావు వెధవా. నీకు కన్నతండ్రినని చెప్పుకోడానికి సిగ్గుపడతున్నారా. చావు."

చితకబాదేస్తున్నాడు ఎస్సై బాబాయ్. సుధా కిక్కురుమనడంలేదు.

ఈ హడావిడికి రామం లేచాడు.

"ఏరా నీ షావుకారు కొట్లో కాజేసిన అయిదొందలేవీ? తోడేళ్ళలా మందల మీద పడదామనుకుంటున్నారా? నా కడుపున చెడపుట్టావుగదరా! వెధవా!"

రామం కస్సు బుస్సు మంటున్నాడు. తన్నులు తింటూనే.

'సారీ ఫాదర్. ప్లీజ్ సేవ్‌మీ' సుధాకర్ పశ్చాత్తాపపడ్డ విలన్లా క్లాసుగా క్షమించమంటున్నాడు.

'అదిగో ఆ ఇంగ్లీషేడు పేపేడవ్వద్దన్నా' లాగి డొక్కలో తన్నాడు.

"నానోయ్" అరిచాడు సుధాకర్.

రాణి, భాను, కృష్ణ బితుకు బితుకుమంటూ మంచాలకి బల్లుల్లా అంటుకుపోయారు.

అత్తయ్య వాళ్ళని కొట్టొద్దని బ్రతిమలాడుతోంది. అడ్డు పడింది.

"వీళ్ళని చంపినాపాపంలేదు. అయిదారు వేలు పోగేసి పాసుపోర్టులు సంపాయించి దుబాయ్ దీవులకి పోదామనుకున్నారు. హైదరాబాదులో ఓ పోకిరీ వీళ్ళని పంపుతానన్నాడట జీతాలాశ చూపించి. వీళ్ళు నీకు చెప్పినట్టే చెప్పి మూడు కొంపలు కూల్చి మూడువేలు తెచ్చారు. తెల్లారితే పారిపోదురు. తెలివైన దానివి కాబట్టి ట్రంకాల్ చేశావు గనక సరిపోయింది. రెండురోజుల్నించి వెతుకుతున్నా. విసుగెత్తి ఇంటికి నిన్ననే వచ్చా. రామం కోసం మా యింటికితనొచ్చాడు. రాత్రికి రాత్రే టాక్సీ చేసుకొని ఇలా వచ్చాం."

"నీ కాళ్ళు పట్టుకున్నా. ఏం చేసినా నీ ఋణం తీర్చుకోలేం తల్లీ. నీ ధైర్యానికి ఎలా మెచ్చుకోవాలో తెలీడం లేదమ్మా."

ఎస్సై బాబాయికి కంటిలో ఎరుపు జీర ఇంకా పోలేదు. ఓ పక్కనించి ఎంత ప్రమాదం తప్పిందన్న ఆనంద బాష్పకణం జారింది.

"రెండు తాళ్ళు పట్రామ్మా."

"ఎందుకు లెండి అన్నయ్యగారూ."

తనే వెతికి తెచ్చి ఇద్దర్నీ రెక్కలు విరిచి కట్టేసి. "వస్తామమ్మా. నమస్కారం."

వంచిన తల లెత్తలేదు రామం, సుధాను.

రాణి వెక్కి వెక్కి ఏడుస్తూ తల్లి గుండెల్లో వాలింది.

'ఆడది దీపం పుంగు కాకూడదమ్మా' అన్నట్టు అత్తయ్య తల నిమురుతోంది.